# వాక్యాలు - భేదాలు

1. ఏ ధాతువు నుంచి వాక్యం ఏర్పడింది?

1) వక్ 2) వాక్ 3) వచ్ 4) వాకం

2. వాక్య నిర్మాణాన్ని ఆగ్లంలో ఏమంటారు?

1) SENT 2) SYNTAX 3) WORD 4) FARMATION

3. వాక్యం మీద అత్యుత్తమ పరిశోధన చేసిన వారు?

1) నోమ్ ఛామ్స్కీ 2) రూసో 3) ప్రొబెల్ 4) లాంగేకర్

4. తెలుగులో వాక్యం మీద పరిశోధన చేసిన వారిలో ప్రముఖుడు?

1) యస్వీ రామారావు 2) చేకూరి రామారావు
3) భద్రిరాజు కృష్ణమూర్తి 4) చిన్నయసూరి

5. వాక్యం అంటే యోగ్యత, ఆకాంక్ష, ఆసక్తితో కూడుకున్న అర్థవంతమైన పదాల సముదాయం అని చెప్పింది?

1) బహుజనపల్లి సీతారామాచార్యులు 2) చిన్నయసూరి
3) శంకరంబాడి సుందరాచారి 4) చేకూరి రామారావు

6. 'విషయ బోధకంబు వాక్యం' అని అన్నదెవరు?

1) చిన్నయసూరి 2) చేకూరి రామారావు
3) భద్రిరాజు కృష్ణమూర్తి 4) బహుజనపల్లి సీతారామాచార్యులు

7. వాక్యంలో క్రియను ఆశ్రయించుకుని ఉండే దాన్ని ఏమంటారు?

1) కర్మ 2) సమాపక క్రియ 3) విశేషణం 4) కర్త

8. క్రియాఫలానికి ఆశ్రయమై ఉండే వాటిని ఏమంటారు?

1) విశేషణం 2) కర్మ 3) కర్త 4) అవ్యయం

9. పనిని, స్థితిని తెలియజేసే పదాలని ఏమంటారు?

1) క్రియ 2) అవ్యయం 3) కర్మ 4) విశేషణం

10. 'రవి అన్నం తిన్నాడు' ఏ క్రియ

1) అసమాపక క్రియ 2) అకర్మక క్రియ 3) సమాపక క్రియ 4) పైవన్నీ

SAKSHI

11. వాక్యార్థాన్ని పూర్తి చేసే క్రియల్ని ఏమంటారు?
1) సకర్మక క్రియ 2) సమాపక క్రియ 3) అకర్మక క్రియ 4) అసమాపక క్రియ

12. 'రాముడు రావణుని చంపి సీతను తెచ్చెను' ఈ వాక్యంలో చంపడం అనేది ఏ క్రియ?
1) అకర్మక క్రియ 2) అసమాపక క్రియ 3) సమాపక క్రియ 4) శత్రర్థక క్రియ

13. వాక్యార్థాన్ని పూర్తి చేయని క్రియలని ఏమంటారు?
1) సకర్మక క్రియ 2) సమాపక క్రియ 3) అకర్మక క్రియ 4) అసమాపక క్రియ

14. 'చదువుతాను' అనేది?
1) భూతకాల సమాపక క్రియ
2) వర్తమాన సమాపక క్రియ
3) వర్తమాన కాల అసమాపక క్రియ
4) భవిష్యత్కాల సమాపక క్రియ

15. 'చదివి' అనేది?
1) భూతకాల అసమాపక క్రియ
2) భూతకాల సమాపక క్రియ
3) వర్తమాన కాల సమాపక క్రియ
4) వర్తమానకాల అసమాపక క్రియ

16. వాక్యంలో క్రియ కర్మను ఆపేక్షిస్తే అది ఏక్రియ?
1) అకర్మక క్రియ 2) కర్మణి వాక్యం 3) సకర్మక క్రియ 4) అసమాపక క్రియ

17. 'నిప్పు కాలుతుంది' ఏ వాక్యం?
1) అకర్మక 2) సకర్మక 3) క్రియారహిత 4) కర్మణి వాక్యం

18. కర్మను ఆపేక్షించని క్రియలని ఏమంటారు?
1) సకర్మక 2) అసమాపక 3) అకర్మక 4) సమాపక

19. కింది వాటిలో అకర్మక క్రియ?
1) దిగు 2) కాలు 3) నాను 4) పైవన్నీ

20. అకర్మక క్రియల మీద ఏది చేరిస్తే సకర్మక క్రియలవుతాయి?
1) చు 2) పు 3) ఇంచు 4) పైవన్నీ

21. కింది వాటిలో సకర్మక క్రియ?
1) ఉడుకు 2) చంపు 3) ఆగు 4) కురియు

22. వాక్య నిర్మాణాన్ని బట్టి వాక్యాలు ఎన్ని విధాలు?
1) 2 2) 3 3) 5 4) 7

23. ఉపవాక్యాలు, అసమాపక క్రియలు లేని వాక్యాన్ని ఏమంటారు?

1) సామాన్య వాక్యం 2) సంయుక్త వాక్యం 3) సంశ్లిష్ట వాక్యం 4) శత్రర్థక వాక్యం

24. సామాన్య వాక్యం ఎన్ని రకాలు?

1) 4 2) 6 3) 2 4) 8

25. క్రియారహిత వాక్యంలోని రెండు భాగాల్లో మొదటిది 'నామం' ?

1) క్రియ 2) అకర్మకం 3) ఉద్దేశం 4) ఆఖ్యాతం

26. వాక్యంలోని రెండు భాగాలైన నామ, ఆఖ్యాతాల్లో రెండింటిలో నామవాచకాలే ఉంటే అది ఏ వాక్యం?

1) క్రియా రహిత వాక్యం 2) నామాఖ్యానం 3) మొదటి రెండూ 4) క్రియాఖ్యానం

27. 'ఆ కూతురు సెడ్డ ఘటికురాలు' ఇది ఏ వాక్యం?

1) క్రియా సహిత 2) క్రియాఖ్యానం 3) మొదటి రెండూ 4) క్రియా రహిత

28. వాక్యంలోని నామ, ఆఖ్యాతాల్లో ఆఖ్యాతంలో క్రియ ఉంటే అది ఏ వాక్యం?

1) క్రియాఖ్యానం 2) క్రియారహిత 3) నామాఖ్యానం 4) విధేయం

29. క్రియా రహిత వాక్యాల్లో ఒకే పదార్థాన్ని బోధించే రెండు నామాలుంటాయి. మొదటిది ఉద్దేశం అయితే రెండోది?

1) అవ్యయం 2) విధేయం 3) బహుళం 4) అఖ్యాతం

30. 'రవి చదివెను' ఏ వాక్యం?

1) నామాఖ్యానం 2) క్రియాఖ్యానం 3) క్రియారహిత వాక్యం 4) కర్మణి వాక్యం

31. పనిచేసింది ఒకరు. దానికి ప్రేరేపించింది మరొకరుగా ఉండే వాక్యం?

1) ఆత్మార్థక 2) సంభావనార్థక 3) ప్రేరణాత్మక 4) సామర్థ్యార్థక

32. 'అమ్మ నా చేత చదివించింది' ఏ వాక్యం?

1) ప్రేరణార్థక 2) అనుమత్యర్థక 3) సందేహార్థక 4) తద్ధర్మార్థక

33. ప్రేరణార్థక వాక్యంలో క్రియాధాతువు మీద ఏది చేరుతుంది?

1) కొను 2) కలుగు 3) ఏమో 4) ఇంచు

34. 'రాత్రే నా కూతురు పట్టెడన్నం పెట్టింది' ఈ వాక్యంలో క్రియా విశేషణం

1) నా 2) రేత్రి 3) పట్టెడు 4) అన్నం

35. క్రియ చేసిందీ, క్రియా ఫలితాన్ని అనుభవించింది ఒకరే అయితే అది ఏ వాక్యం?

1) ప్రేరణాత్మక 2) సంభావనార్థక 3) విధ్యర్థక 4) ఆత్మార్థక

36. 'రామయ్య ఇల్లు కట్టు కున్నాడు' ఏ వాక్యం?

1) ఆత్మార్థక 2) ఆశ్చర్యార్థక 3) ప్రశ్నార్థక 4) అనుమత్యర్థక

37. కర్త తనకోసం అనే అర్థంలో క్రియను ఉపయోగిస్తే అది ఏ వాక్యం?

1) సంభావనార్థక 2) సందేహార్థక 3) ఆత్మార్థక 4) నిశ్చయార్థక

38. క్రియాధాతువుకు కొను చేరిస్తే ఏర్పడే వాక్యాలు?

1) ఆశ్చర్యార్థక 2) ప్రేరణాత్మక 3) సంభావనార్థక 4) ఆత్మార్థక

39. ఓ పనిని చేయమని ఆదేశించినట్లుగా చెప్పే వాక్యం?

1) విధ్యర్థక 2) ఆత్మార్థక 3) సామర్థ్యార్థక 4) సందేహార్థక

40. విధ్యర్థక వాక్యంలో కర్త ఎప్పుడూ ఏ పురుషలో ఉంటుంది?

1) ఉత్తమ 2) ప్రథమ 3) మధ్యమ 4) పైవన్నీ

41. 'నీవు పాఠం చదువు' ఏ వాక్యం?

1) సంభావనార్థక 2) విధ్యర్థక 3) ఆత్మార్థక 4) సందేహార్థక

42. విద్యర్థకం ఏ కాలాన్ని సూచిస్తుంది?

1) భవిష్యత్ 2) భూత 3) వర్తమాన 4) తద్ధర్మార్థక

43. ఒప్పుకోవడాన్ని సూచించే క్రియ ఉండే వాక్యం?

1) అనుమత్యర్థక 2) విద్యర్థక 3) సంభావనార్థకం 4) ప్రశ్నార్థకం

44. కింది వానిలో అనుమత్యర్థక వాక్యం?

1) నీవు బయటకు వెళ్లు 2) నీవు తరగతి గదిలోకి రావచ్చు
3) ఫలితాలు రేపు వెలువడొచ్చు 4) పశువులే ఒకప్పుడు సంపద

45. ఊహను సూచించే క్రియ ఉన్న వాక్యం?

1) సందేహార్థక 2) అనుమత్యర్థక 3) ప్రేరణార్థక 4) సంభావనార్థక

46. 'పరీక్షలు నెలాఖరున జరుగవచ్చు' ఏ వాక్యం?

1) విద్యర్థక 2) సంభావనార్థక 3) నిశ్చయార్థక 4) ప్రశ్నార్థక

47. తప్పనిసరి అనే అర్థం ఇచ్చే క్రియలు ఉండే వాక్యం?

1) అనుమత్యర్థకం 2) సంభావనార్థకం 3) నిశ్చయార్థకం 4) ఆత్మార్థకం

48. చెప్పదలచిన పదం మీద 'ఏ' అనే ప్రత్యయాన్ని చేర్చగా ఏర్పడే వాక్యం?

1) నిశ్చయార్థకం 2) సందేహార్థకం 3) ప్రేరణార్థకం 4) సంభావనార్థకం

49. కింది వాటిలో నిశ్చయార్థక వాక్యానికి ఉదాహరణ?

1) ఒకప్పుడు సంపద పశువులే 2) ఈ దేశాన్ని భగవంతుడే కాపాడాలి

3) యుద్ధాల వల్ల బాధపడేది సామాన్యులే 4) ఇవన్నీ

50. కర్త సామర్థ్యాన్ని తెలిపే వాక్యం?

1) సామర్థ్యార్థక 2) సంభావనాత్మక 3) ఆత్మార్థక 4) విధ్యర్థక

51. 'ఆమె వంట బాగా చేయగలదు' ఏ వాక్యం?

1) సందేహార్థకం 2) విధ్యర్థకం 3) సామర్థ్యార్థకం 4) ప్రేరణార్థకం

52. సామర్థ్యార్థక వాక్యంలో క్రియా ధాతువు మీద చేరేది?

1) ఇంచు 2) కల 3) కొను 4) ఏమో

53. క్రియా ధాతువు మీద 'ఓ'గానీ, 'ఏమో' గానీ చేరిస్తే ఏర్పడే వాక్యాలు?

1) సామర్థ్యార్థక 2) సందేహార్థక 3) సంభావనార్థక 4) నిశ్చయార్థక

54. 'తామెందుకు వస్తున్నారో తెలియదు' ఏ వాక్యం?

1) విధ్యర్థక 2) అనుమత్యర్థక 3) ప్రేరణార్థక 4) సందేహార్థక

55. వాక్యంలో చివరి క్రియా పదం మీద 'ఆ' చేర్చగా ఏర్పడే వాక్యాలు?

1) ప్రశ్నార్థక 2) వ్యతిరేకార్థక 3) ఆశ్చర్యార్థక 4) సంభావనార్థక

56. 'దయ చేసి మీరు వెళ్లండి' ఏ వాక్యం?

1) నిశ్చయార్థక 2) సంభావనార్థక 3) ప్రేరణార్థక 4) సందేహార్థక

57. 'కృష్ణ ఉద్యోగం చేయడం లేదు' ఏ వాక్యానికి ఉదాహరణ?

1) అనుమత్యర్థక 2) విధ్యర్థక 3) వ్యతిరేకార్థక 4) ప్రేరణార్థక

58. ఓ సమాపక క్రియ ఒకటి అంత కంటే ఎక్కువ అసమాపక క్రియలు ఉండే వాక్యం?

1) సామాన్య వాక్యం 2) సంక్లిష్ట వాక్యం

3) తద్ధర్మార్థక వాక్యం 4) సంయుక్త వాక్యం

59. ఓ ప్రధాన వాక్యం, మిగిలినవి ఉపవాక్యాలుగా ఉండే వాక్యం?

1) సంశ్లిష్ట వాక్యం 2) సంయుక్త వాక్యం 3) మొదటి రెండూ 4) సామాన్య వాక్యం

60. భూతకాల అసమాపక క్రియని ఏమంటారు?

1) చేదర్థకం 2) శత్రర్థం 3) తదర్థర్మార్థకం 4) క్త్వార్థం

61. సీత బజారుకు వెళ్లింది. సీత చీరు కొనుక్కుంది. ఈ వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మారిస్తే?

1) సీత బజారుకు వెళ్లింది కనుక చీర కొనుక్కుంది

2) సీత బజారుకు వెళ్లి చీర కొనుక్కుంది

3) సీత బజారుకు వెళ్లింది మరియు చీర కొనుక్కుంది

4) సీత బజారుకు వెళ్లింది చీర కొనుక్కుంది

62. సామాన్య వాక్యాలు సంశ్లిష్ట వాక్యంగా మారేటప్పుడు కలిగే మార్పు ఏది?

1) ఉపవాక్యాల్లోని సమాపక క్రియ అసమాపక క్రియగా మారడం

2) సరూప నామ లోపం

3) మొదటి రెండూ

4) సరూప క్రియాలోపం

63. క్రియాధాతువు మీద 'ఇ' అనే ప్రత్యయం చేర్చగా ఏర్పడే అసమాపక క్రియ?

1) అప్యర్థక 2) క్త్వారం 3) శత్రర్థకం 4) చేదర్థకం

64. ఏ వాక్యంలో ప్రధాన క్రియ సమాప్తిని బోధించ కూడదు?

1) హేత్వర్థక 2) సంయుక్త 3) శత్రర్థక 4) చేదర్థక

65. ఇది జరిగితే అది జరుగుతుంది అనే అర్థంలో ఉండే వాక్యాలు?

1) చేదర్థక 2) అప్యర్థక 3) హేత్వర్థక 4) శత్రర్థక

66. క్రియా ధాతువు మీద ఏ ప్రత్యయం చేరితే చేదర్థక వాక్యాలవుతాయి?

1) తే 2) ఇతే 3) టే 4) ఇవన్నీ

67. 'శ్రద్ధగా వింటే పాఠాలు అర్థమవుతాయి' ఇది ఏ వాక్యానికి ఉదాహరణ?

1) అప్యర్థక 2) చేదర్థక 3) హేత్వర్థక 4) శత్రర్థక

68. సంశ్లిష్ట వాక్యంలో భూతకాల అసమాపక క్రియ ప్రధాన క్రియ సూచించే పనికి కారణాన్ని సూచిస్తే అది ఏవాక్యం?

1) శత్రర్థక 2) అప్యర్థక 3) హేత్వర్థక 4) చేదర్థక

69. 'తుపాను వచ్చి పంటలు దెబ్బతిన్నాయి' ఏ వాక్యం?

1) హేత్వర్థక వాక్యం 2) సంశ్లిష్ట వాక్యం 3) మొదటి రెండూ 4) సంయుక్త వాక్యం

70. పరస్పర విరుద్ధమైన అర్థానిచ్చే రెండు వాక్యాలు ఏక వాక్యంగా మారేటప్పుడు మొదటి వాక్యంలోని క్రియా ధాతువు మీద చేరే ప్రత్యయం?

1) తే 2) తూ 3) ఇనా 4) చున్

71. క్రియా ధాతువుకు 'ఇనా' చేర్చగా ఏర్పడే వాక్యాలు?

1) అప్యర్థక 2) శత్రర్థక 3) చేదర్థక 4) సంయుక్త

72. 'నేను సమయానికి వెళ్లినా బస్సు దొరకలేదు' ఏ వాక్యం

1) చేదర్థక 2) హేత్వర్థక 3) శత్రర్థక 4) అప్యర్థక

73. వర్తమానకాల అసమాపక క్రియని ఏమంటారు?

1) హేత్వర్థకం 2) శత్రర్థకం 3) క్త్వార్థకం 4) చేదర్థకం

74. ఈ కింది వాటిలో శత్రర్థక క్రియ ?

1) చూస్తూ 2) తింటూ 3) పోరాడుతూ 4) ఇవన్నీ

75. ఒకే కర్తను ఆశ్రయించి ఒకే కాలంలో జరిగే రెండు పనుల్లో ముందు చెప్పిన క్రియను ఏమంటారు?

1) శత్రర్థకం 2) అప్యర్థకం 3) చేదర్థకం 4) హేత్వర్థకం

76. 'సుమన్ పాట పాడుతూ స్నానం చేస్తున్నాడు' ఏ వాక్యం?

1) సంశ్లిష్ట వాక్యం 2) శత్రర్థక వాక్యం 3) మొదటి రెండూ 4) సంయుక్త వాక్యం

77. ధాతువు స్వాభావికమైన అర్థాన్ని తెలిపే క్రియారూపాన్ని ఏమంటారు?

1) క్త్వారం 2) తద్ధర్మార్థకం 3) శత్రర్థకం 4) అసమాపకక్రియ

78. 'సూర్యుడు ఉదయించును' ఏ వాక్యం?

1) కర్మణి వాక్యం 2) నామాఖ్యానం 3) ప్రేరణార్థక వాక్యం 4) తద్ధర్మార్థక వాక్యం

79. అన్నీ సమప్రాధాన్యం ఉన్న వాక్యాలు ఉండే వాక్యం ?

1) సంశ్లిష్ట వాక్యం 2) సంయుక్త వాక్యం 3) చేదర్థక వాక్యం 4) శత్రర్థక వాక్యం

80. వాక్యంలో అన్నీ సమాపక క్రియలు ఉండే వాక్యం?

1) సంయుక్త 2) చేదర్థక 3) హేత్వర్థక 4) సంశ్లిష్ట

81. 'వసంత పాటలు రాస్తుంది. వసంత పాటలు పాడుతుంది' ఈ వాక్యాలను సంయుక్త వాక్యంగా మారిస్తే?

1) వసంత పాటలు రాసి పాడుతుంది 2) వసంత పాటలు రాస్తుంది కానీ పాడుతుంది

3) వసంత పాటలు రాస్తుంది, పాడుతుంది 4) వసంత పాటలు రాస్తూ పాడుతుంది

82. సామాన్య వాక్యాలు సంయుక్త వాక్యంగా మారేటప్పుడు కలిగే మార్పు?

1) సరూప నామలోపం 2) సరూప క్రియాలోపం

3) మొదటి రెండూ 4) సమాపక క్రియలు అసమాపక క్రియలుగా మారడం

83. సరూప నామలోపం ఎందులో వస్తుంది?

1) సంయుక్త వాక్యం 2) సంశ్లిష్ట వాక్యం 3) మొదటి రెండూ 4) సామాన్య వాక్యం

84. సరూప క్రియాలోపం ఏ వాక్యంలో వస్తుంది?

1) సంశ్లిష్ట వాక్యం 2) సంయుక్త వాక్యం 3) మొదటి రెండూ 4) సామాన్య వాక్యం

85. రెండు వాక్యాలు కలిసేటప్పుడు కానీ, కాబట్టి, మరియు వంటి అనుసంధాన పదాలు వస్తే అది?

1) చేదర్థక వాక్యం 2) సంశ్లిష్ట వాక్యం 3) అప్యర్థక వాక్యం 4) సంయుక్త వాక్యం

86. క్రియ ఆశ్రయమై కర్త ప్రధానంగా ఉండే వాక్యం?

1) అనుకృతి వాక్యం 2) కర్తరి వాక్యం 3) కర్మణి వాక్యం 4) నామ్నీకరణ వాక్యం

87. కర్తరి వాక్యంలో కర్త ఏ విభక్తిలో ఉంటుంది?

1) ప్రథమా 2) తృతీయా 3) చతుర్థి 4) ద్వితీయ

88. కర్తరి వాక్యంలో కర్మ ఏ విభక్తిలో ఉంటుంది?

1) తృతీయ 2) ప్రథమ 3) పంచమి 4) ద్వితీయ

89. తెలుగు భాషకు సహజంకాని వాక్యాలు?

1) కర్తరి వాక్యం 2) సంయుక్త వాక్యం 3) కర్మణి వాక్యం 4) సంయుక్త వాక్యం

90. క్రియకు 'బడు' అనే ధాతువు వచ్చి చేరగా ఏర్పడే వాక్యం?

1) కర్తరి వాక్యం 2) సంయుక్త వాక్యం 3) కర్మణి వాక్యం 4) అనుకృతి వాక్యం

91. కర్మణి వాక్యంలో కర్త ఏ విభక్తిలో ఉంటుంది?

1) తృతీయ 2) ప్రథమ 3) ద్వితీయ 4) చతుర్థి

92. 'వాల్మీకి చేత రామాయణం రచింపబడెను' ఏ వాక్యం?

1) క్రియారహిత 2) కర్తరి 3) కర్మణి 4) నామాఖ్యానం

SAKSHI

93. ఒకరు చెప్పిన లేదా తను చెప్పిన విషయాన్ని యాథాతథంగా అనుకరిస్తే అది ఏ వాక్యం?

1) పరోక్షానుకృతి 2) ప్రత్యక్షానుకృతి 3) కర్మణి 4) కర్తరి

94. 'వ్యక్తికి బహువచనం శక్తి' అని శ్రీశ్రీ రాశాడు. ఇది ఏ వాక్యం?

1) కర్మణి 2) ప్రత్యక్షానుకృతి 3) సంయుక్త 4) సంశ్లిష్ట

95. 'వ్యక్తికి బహువచనం శక్తి' అని శ్రీశ్రీ రాశాడు. ఇది ఏ వాక్యం?

1) సంయుక్త 2) సంశ్లిష్ట 3) శత్రర్థక 4) పరోక్షానుకృతి

96. నువ్వు నాతో 'నువ్వు మంచివాడివి' అని అన్నావు. ఈ వాక్యాన్ని పరోక్షానుకృతిలోకి మారిస్తే?

1) నాతో బాగా చదువు అన్నావు

2) నేను మంచివాడిని అని అన్నావు

3) నువ్వు నన్ను మంచివాడివన్నావు

4) నువ్వు మంచివాడివి అన్నావు

97. సమాపక క్రియతో కూడిన వాక్యాన్ని నామబంధంగా మారిస్తే అది ఏ వాక్యం?

1) ప్రత్యక్షానుకృతి 2) నామ్నీకరణ 3) పరోక్షానుకృతి 4) కర్మణి

98. 'స్వానుభవం వల్ల ఈ జీవిత సత్యం నేర్చుకున్నాను' ఈ వాక్యాన్ని నామ్నీకరణ వాక్యంగా మారిస్తే?

1) ఇది స్వానుభవం వల్ల నేర్చుకున్న జీవిత సత్యం

2) ఈ జీవిత సత్యాన్ని నేర్చుకున్నది స్వానుభవం వల్ల

3) స్వానుభవం వల్ల ఈ సత్యం నేర్చుకున్నాను జీవితంలో

4) స్వానుభవం వల్ల నేర్చుకున్నాను ఈ జీవితసత్యం

99. 'ప్రాణభయంబున గగనంబుకెగసి చనెను' ఈ వాక్యాన్ని ఆధునిక భాషలోకి పరివర్తన చేయగా?

1) ప్రాణభయంతో ఎగిరిపోయెను

2) ప్రాణభయంతో గగనమునకెగసె

3) ప్రాణభయంతో ఆకాశానికి ఎగిరిపోయింది

4) భయంతో ఎగిరెను ఆకాశానికి

100. 'కులము కన్న గుణము ప్రధానంబు' ఇది ఏ భాషలో ఉంది?

1) వ్యావహారిక 2) గ్రామ్య 3) గ్రాంథిక 4) మాండలిక

## సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 1 | 4) 2 | 5) 1 | 6) 4 | 7) 4 | 8) 2 | 9) 1 | 10) 3 |
| 11) 2 | 12) 2 | 13) 4 | 14) 4 | 15) 1 | 16) 3 | 17) 1 | 18) 3 | 19) 4 | 20) 4 |
| 21) 2 | 22) 3 | 23) 1 | 24) 2 | 25) 4 | 26) 3 | 27) 4 | 28) 1 | 29) 2 | 30) 2 |
| 31) 3 | 32) 1 | 33) 4 | 34) 2 | 35) 4 | 36) 1 | 37) 3 | 38) 4 | 39) 1 | 40) 3 |
| 41) 2 | 42) 1 | 43) 1 | 44) 2 | 45) 4 | 46) 2 | 47) 3 | 48) 1 | 49) 4 | 50) 1 |
| 51) 3 | 52) 2 | 53) 2 | 54) 4 | 55) 1 | 56) 3 | 57) 3 | 58) 2 | 59) 1 | 60) 4 |
| 61) 2 | 62) 3 | 63) 2 | 64) 4 | 65) 1 | 66) 4 | 67) 2 | 68) 3 | 69) 3 | 70) 3 |
| 71) 1 | 72) 4 | 73) 2 | 74) 4 | 75) 1 | 76) 3 | 77) 2 | 78) 4 | 79) 2 | 80) 1 |
| 81) 3 | 82) 3 | 83) 3 | 84) 2 | 85) 4 | 86) 2 | 87) 1 | 88) 4 | 89) 2 | 90) 3 |
| 91) 1 | 92) 3 | 93) 2 | 94) 2 | 95) 4 | 96) 3 | 97) 2 | 98) 1 | 99) 3 | 100) 3 |